క్లుప్తంగా

తల్లాడ తహసీల్దార్‌గా కరుణాకర్‌రెడ్డి



తల్లాడ: మండల తహసీల్దార్‌గా టి.కరుణాకర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయంలో కొత్త మార్పును తీసుకొస్తానని, ప్రజలు నేరుగా తన వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. దళారుల మాటలను నమ్మొద్దన్నారు.

చింతకాని తహసీల్దార్‌గా బాబ్జిప్రసాద్

చింతకాని: చింతకాని తహసీల్దార్‌గా బాబ్జి ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కల్లూరు డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న బాబ్జి ప్రసాద్‌ను బోనకల్ డిప్యూటీ తహసీల్దార్‌గా, చింతకాని మండలానికి తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతను అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు ఆయన్ని కార్యాలయ సిబ్బంది, పలు పార్టీల నాయకులు అభినందించారు.

సమస్యలు పరిష్కరిస్తాం..



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లి: పట్టణంలోని ద్వారాకాపురి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల వద్ద విద్యుత్ లైన్లతో పాటు ఇళ్ల స్థలాలు, డ్రైయినేజీలు, కరెంట్ స్తంభాలు తదితర సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె చెన్నారావు, ఉడతనేని అప్పారావు, గఫార్‌ఖాన్, పింగణి సామేలు, గణేష్ పాల్గొన్నారు.

పరిష్కారానికి కృషి చేయాలి

వైరా: నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. వైరాలోని సీపీఎం కార్యాలయంలో మచ్చా మణి అధ్యక్షతన పార్టీ డివిజన్ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలతో ప్రజలు విల విలలాడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గుర్తించిన సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు విద్యను ఆయుధంగా చేసుకొని లక్ష్యాలను సాధించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హ్యూమన్ రైట్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం అన్నారు. సత్తుపల్లిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇనపనూరి మహేంద్రనాథ్ ఆదూరి మణి, వెంకటేశ్వరరావు, డానియల్, ప్రిన్సిపాల్ వెంకటరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రి ప్రారంభించాలని సంతకాల సేకరణ

మధిర: మధిరలో మూడేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ.. రూ.50 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ, మండల కార్యదర్శులు పడకంటి మురళి, మందా సైదులు, నాయకులు రాధాకృష్ణ, వెంకట్రావు, భాస్కర్‌రావు, కిషోర్, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పాల్గొన్నారు.

వచ్చే నెలలో మండల స్థాయి ఆటల పోటీలు

కల్లూరు: అక్టోబర్ 13,14 తేదీల్లో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ఆటల పోటీలు నిర్ణయించారు. ఈ పోటీలకు కన్వీనర్‌గా ఎంఈఓ పత్తిపాటి నివేదిత, నిర్వహణ కార్యదర్శులుగా బోడా భీమా, పసుపులేటి వీర రాఘవయ్యలు వ్యవహరించనున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు రాధాకృష్ణ, తులసి, త్రివేణి, అప్పారావు, మధు, వివేక్, మహేష్, రామారావు, పవన్ పాల్గొన్నారు

ఆగని ఇసుక అక్రమ రవాణా

- మున్నేటి వద్ద ప్రైవేట్ వ్యక్తుల చేతివాటం
- పదుల సంఖ్యలో కూపన్లు.. వందల ట్రాక్టర్లలో రవాణా



ఇటీవల పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

ముదిగొండ: ముదిగొండ మండలంలో పెద్దమండవ, గంధసిరిలో మున్నేటి నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అధికారుల అండదండలు ఉన్నాయని చెబుతూ కొందరు ప్రైవేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నారు. అడపాదడపా తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదవుతున్నా అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. పెద్దమండవ వద్ద మున్నేటి నుంచి అడ్డగోలుగా ఇసుక రవాణా జరుగుతుండగా ఓ అనధికార కమిటీ ద్వారా ట్రాక్టర్‌కు రూ.200చొప్పున వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఇందులో పంచాయతీ అధికారులకు సైతం వాటా అందుతోందని, అందుకే జారీ చేసిన కూపన్ల కంటే ఎక్కువ సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇక అధికారికంగా ర్యాంప్ నిర్మించినట్లు వెల్లడిస్తూ.. 50మంది ట్రాక్టర్ యజమానుల నుంచి రూ.3 వేల చొప్పున వసూళ్లు చేసినట్లు సమాచారం.

తనిఖీలపై ముందస్తు సమాచారం?

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు తనిఖీలకు సిద్ధమైతే ఈ విషయం ముందుగానే అక్రమార్కులకు చేరేలా గూఢచారులను నియమించుకున్నట్లు తెలిసింది. ఫలితంగా పగలు లోడింగ్, తెల్లవార్లు రవాణా జరుగుతున్నా మైనింగ్ అధికారులు ఇటువైపు చూడకపోవడం గమనార్హం. అంతేకాక డ్రైవర్లు అతివేగంగా ట్రాక్టర్లు నడపడం, ఫోన్‌లో మాట్లాడుతూ, స్పీకర్‌లో పాటలు వింటూ డ్రైవింగ్ చేస్తుండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు కూడా లేక ఎప్పుడైనా ప్రమాదం జరిగితే గుర్తించడం కష్టమవుతోంది. ఇక రోజుకు ఎన్ని కూపన్లు జారీ చేశారనే సమాచారం లేకపోవడం, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖ అధికారుల నడుమ సమన్వయ లోపం అక్రమార్కులకు ఆసరాగా మారినట్లు తెలుస్తోంది. దీంతో ఇందిరమ్మ ఇళ్ల కూపన్ల పేరుతో రోజుకు 50 – 100 ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం. కాగా, గంధసిరి, పెద్దమండవ మున్నేటి నుంచి కొందరు ఇసుక అక్రమ తీసుకొచ్చి ఖాళీ ప్రదేశాల్లో నిల్వ చేసి ఆతర్వాత అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిసింది. గతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 150 ట్రాక్టర్‌లను ఖమ్మం సరిహద్దుల్లో సీజ్ చేయగా, ముదిగొండ సీఐ మురళి ఆధ్వర్యాన వరస దాడులు నిర్వహించినా ఫలితం లేకపోవడం గమనార్హం. ఈ విషయమై పెద్దమండవ పంచాయతీ కార్యదర్శి జంపాల రమేష్ వివరణ కోరగా కూపన్ల ఆధారంగానే ఇసుక రవాణా జరుగుతోందని తెలిపారు. డబ్బు వసూళ్ల అంశంపై తమ దృష్టికి రాలేదని చెప్పారు.

నిరంతరం పెట్రోలింగ్..



అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. ఇలాంటి ట్రాక్టర్లను గుర్తించేలా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్లను సీజ్ చేసి.. డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపిస్తున్నాం.

– ఓ.మురళి, సీఐ, ముదిగొండ

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ముదిగొండ: మండలంలోని పెద్దమండవ మున్నేరు నుంచి అనుమతులు లేకుండా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం ముదిగొండ పోలీసులు కమలాపురం వద్ద స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీలు చేపడుతున్న క్రమంలో అనుమతులు లేని ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

చింతకాని: మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామం వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై వీరేందర్ శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తిమ్మినేనిపాలెం మున్నేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

కొణిజర్ల: పత్తి, మిర్చి సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతురాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని లాలాపురంలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... గత సీజన్‌లో పత్తి, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ ఏడాది కూడా వానలు విపరీతంగా కురవడంతో పత్తి పూర్తిగా దెబ్బతిందన్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంక్రాంతి నరసయ్య, పురుషోత్తం, పుల్లయ్య, వెంకటనర్సయ్య, వేము బాబు, శ్రీనివాసరావు, చింతనిప్పు సత్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళా హెల్త్ క్యాంపులు

మధిర: ఆరోగ్య మహిళ, శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం దెందుకూరు, మడుపల్లి, మధిర లడక బజారులో మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు పృథ్వీరాజ్ నాయక్ మాట్లాడుతూ... అక్టోబర్ 2 వరకు హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేసి రోజువారి రిపోర్టులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు పంపడం జరుగుతుందన్నారు. దంతవైద్యులు మురళి, డాక్టర్ చెరుకూరి దివ్య శృతి, డాక్టర్ సుష్మ, డాక్టర్ హేమలత, డాక్టర్ జాహ్నవి, కమ్యూనిటీ హెల్త్ అధికారి వి. వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛభారత్'



చెత్త తొలగిస్తున్న నాయకులు, సిబ్బంది

తల్లాడ: బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడలో పలు వీధుల్లో సేవ పక్వాడాలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ల వెంట ఉన్న చెత్తను పంచాయతీ సిబ్బందితో పాటు కలిసి శుభ్రం చేశారు. పంచాయతీ ఈఓ కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, కార్యదర్శి రాయల రమేష్, నరేష్, యుద్దనపూడి శ్రీనివాసరావు, సంగీతం సాయిచంద్, నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, రాము పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు: మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) కల్లూరు పట్టణ పరిధిలోని యూపీఎస్ రోడ్, పుల్లయ్యబంజర్ రోడ్‌లలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ పి.వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి



పరిశీలిస్తున్న అధికారులు

ముదిగొండ: నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని వెంకటాపురం, గోకినేపల్లి, మేడేపల్లి, ముదిగొండ, న్యూలక్ష్మీపురం, చిరుమర్రి, కమలాపురంలలోని అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను శుక్రవారం ఆమె పరిశీలించి నీరు పోస్తున్న సిబ్బందితో మాట్లాడారు. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

సత్తుపల్లిరూరల్: ఆపరేషన్ సిందూర్‌పై బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. యువతలో దేశభక్తిని పెంపొందించటంతో పాటు ఆపరేషన్ సిందూర్‌పై అవగాహన కల్పించటం కోసం కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు అన్నారు. అనంతరం విజేతలకు ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు బహుమతులు అందించారు. పార్టీ మండలాధ్యక్షులు సాలి శివకృష్ణ, పాలకొల్లు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, వీరంరాజు, నరేష్, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శేషగిరిరావు, రామారావు, సత్యనారాయణరెడ్డి, వందనపు భాస్కర్‌రావు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

మధిర: మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ సుష్మ మాట్లాడుతూ... పరిశుభ్రత శారీరక, సామాజిక తదితర విషయాలు విద్యా అవకాశాలను మెరుగుపరుస్తాయన్నారు. హెచ్ఎం తోట నరసింహారావు, ఉపాధ్యాయులు శైలజ, జ్యోతిర్మయి, శ్రీదేవి, సంధ్యాలక్ష్మి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

గురుకులంలో ముందస్తు బతుకమ్మ



బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థినులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ వేడుకలు నిర్వహించి ఆడి పాడి దగ్గరలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రజని, వైస్ ప్రిన్సిపాల్ యం.నవ్య, కో ఆర్డినేటర్‌లు కేపీ ఐశ్వర్య, కె.రజిత, బి.రాజేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఫైరింగ్‌లో విద్యార్థి ప్రతిభ



అభినందిస్తున్న కరస్పాండెంట్ భూమేశ్వరరావు

వైరా: ఎన్‌సీసీ మణుగూరు బెటాలియన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఫైరింగ్ పోటీల్లో వైరా న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థి వేమిరెడ్డి జైపాల్ రెడ్డి ప్రతిభ కనబరిచి బంగారుపతకం గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ... ఎన్‌సీసీ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, ఏఓ నరసింహారావు, ఎన్‌సీసీ ట్రైనర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


మార్కెట్‌లోకి హీరో గ్లామర్ 'ఎక్స్'



వాహనాన్ని విడుదల చేస్తున్న కమిషనర్, షోరూం బాధ్యులు

మధిర: హీరో ద్విచక్రవాహనాల కంపెనీ కొత్తగా రూపొందించిన గ్లామర్ ఎక్స్ వాహనాన్ని మధిర మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీసంధ్య మోటార్స్‌లో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ వాహనాన్ని విడుదల చేసి మాట్లాడారు. అనంతరం షోరూం అధినేత లక్కిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్లామర్ ఎక్స్ వాహనానం ఆధునిక ఫీచర్లతో పాటు అన్నివర్గాలను ఆకట్టుకునేలా ఉందన్నారు. దసరా, దీపావళి పండుగల ఆఫర్లు, ఫైనాన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నందున వినియోగించుకోవాలని సూచించారు.

సొంత ఖర్చులతో వీధిలైట్లు..



వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న మధుమోహన్‌రెడ్డి

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని గంగారం పంచాయతీలోని వీధులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దాసరి మధుమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామంలోని పలు వీధుల్లో ఉన్న 450 విద్యుత్ స్తంభాలకు తన సొంత ఖర్చులతో లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలు ఆయన్ని అభినందించారు.

ఇందిరమ్మ రాజ్యానికి అండగా నిలవండి

- ఎమ్మెల్యే రాగమయి



లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యానికి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ఇందిరమ్మ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కింద క్రిష్టియన్ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న విష ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్‌బాబు, భాగం నీరజా, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ముజాహిద్, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహా, ఎంపీడీఓ నాగేశ్వరరావు, నాయకులు గాదె చెన్నారావు, తోట సుజలరాణి, శ్రీనివాసరావు, గోపాలరావు, కరుణాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ..

శ్రీ ప్రసన్నగణపతి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దేవీశరన్నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సత్తుపల్లిలో ఆవిష్కరించారు. పోట్రు సరస్వతి, కూసంపూడి వెంకట శివరాణి, మన్నేపల్లి కుసుమ, కందుకూరి రమ, పోతుకుంట్ల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న మదన్‌మోహన్

వైరా: వైరా లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్‌మోహన్ అన్నారు. శుక్రవారం వైరాలోని కేవీసీఎం కళాశాలలో ఉన్న ఎంజేపీ బీసీ బాలికల గురుకుల పాఠశాలలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ పాసంగులపాటి రాధిక అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు పట్టుదలతో చదువుకుని భవిష్యత్తులో రాణించి నలుగురికి సాయపడేలా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, ఆర్‌సీఓ సీహెచ్ రాంబాబు, ఎస్సై పి.రామారావు, కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, చింతోజు నాగేశ్వరరావు, పూర్ణ శశికాంత్, వైరా, కొణిజర్ల లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జార్జ్‌రెడ్డి స్ఫూర్తితో ముందుకుసాగాలి



మాట్లాడుతున్న వెంకటేష్

కల్లూరు: అట్టడుగు వర్గాలకు, మహిళలకు విద్య కావాలని ఎదరించి సమస్యల పరిష్కారం కోసం పోరాడిన జార్జ్‌రెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ కోరారు. పీడీఎస్‌యూ 23వ జిల్లా మహాసభను శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సహాయ కార్యదర్శి శశికిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు బీజేపీ మతోన్మాద, మనువాద రాజ్యస్థాపన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరణ చేసేందుకు చర్యలకు ప్రభుత్వాలు ఒడికడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిలాష్, నగేష్, ప్రకాష్, రాజీవ్‌గాంధీ, లక్ష్మీ, ప్రసన్న, మహేష్, వినయ్, అల్తాఫ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

యూరియా సమస్య పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్: పత్తి దిగుమతిపై 11 శాతం సుంకం తగ్గించి, రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత సమస్య పరిష్కరించాలని ఏఐయూకేఎస్ జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు కోరారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో శుక్రవారం ఏఐయుకేఎస్ ఆధ్వర్యాన సదస్సు నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలని, అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు నాగిరెడ్డి, భాస్కర్‌రావు, విశ్వనాథం, రాజు, వెంకటేష్, రాఘవులు, ప్రసాద్, అలివేలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా కృష్ణ



సత్తుపల్లి: బీఆర్‌ఎస్ సత్తుపల్లి పట్టణ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా జొన్నలగడ్డ కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు సోషల్ మీడియ అధ్యక్షులు పర్వతనేని వేణు శుక్రవారం ఉత్తర్వ్యాలు జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.

సన్మాన కార్యక్రమాలు

పదోన్నతిపై వెళ్తున్న పండిట్‌కు..

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేటలో హిందీ పండిట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఎర్రుపాలెం మండలం తక్కెళ్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లిన ఎండీ చాంద్‌బేగంను ఆ పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రభాకర్, హెచ్‌ఎం పోతినేని రాజేష్, ఉపాధ్యాయులు దుద్దుకూరు కృష్ణవేణి, ఎఏపీసీ చైర్మన్ జే.కౌసల్య, అంగన్వాడీ టీచర్లు ఎస్. నాగదుర్గ, కే.శృతి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి..


సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రామిశెట్టి రోశయ్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మధిర శాఖ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు పారుపల్లి వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి మందయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు..

కారేపల్లి: ఇటీవల గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికైన ఎంఈఓ జయరాజును మండలపరిధిలోని భీక్యాతండా ప్రాథమిక పాఠశాలలో సిబ్బంది సన్మానించారు. అనంతరం దేవత పురుషోత్తం–వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు నరసింహారావు, సత్యనారాయణ రూ.12 వేలు విలువ చేసే బీరువా, 4 కుర్చీలను పాఠశాలకు వితరణగా అందజేశారు. హెచ్ఎం వనజరాణి, ఉపాధ్యాయులు శోభారాణి, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్ఎం రాధ, యూపీఎస్ సూర్యతండా హెచ్ఎం హర్యా, జాకీర్‌బాబా, సత్యవతి, పి సురేష్, విజయలక్ష్మి, వీరన్న, సీఆర్‌పీ ప్రమీల, గ్రామస్తులు పాల్గొన్నారు.



మధిర: రోశయ్యను సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు




కారేపల్లి: ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామానికి చెందిన వెంకటాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెల్లంకి నాగరాజు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై నందుకు రాజుపాలెం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. కర్నాటి సుధాకర్‌రెడ్డి, గొర్రాజు రాములు, సీతారామిరెడ్డి, తిరుమలరెడ్డి, మేకల రమేష్, బొగ్గుల సత్యనారాయణరెడ్డి, కుంపటి శ్రీనివాసరావు, నన్నె మోహన్‌రావు, ఉపాధ్యాయులు రామారావు, తదితరులున్నారు.



ఎర్రుపాలెం: నాగరాజును సత్కరిస్తున్న నాయకులు

పీఏసీఎస్ సీఈఓకు..



సీఈఓ వీరాస్వామికి సన్మానం..

సత్తుపల్లిరూరల్: గత 37 ఏళ్లుగా గంగారం పీఏసీఎస్ సొసైటీ సీఈఓగా సేవలందించిన చీపు వీరస్వామి సత్తుపల్లికి బదిలీ కావడంతో పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ డివిజన్ అధ్యక్షులు కోటమర్తి వెంకటేశ్వరరావు, చల్లారి సత్యనారాయణ, బండారి మారేశ్వరరావు, ఊకే కన్నారావు, గండ్ర లోకేష్‌రెడ్డి, మందపాటి నర్సారెడ్డి, మందపాటి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.